95814 19999
చట్టం సాహితీ లోకం

## సర్వ వశీ కారిణి డబ్బు ఎవరికి చేదు..:

నేటి సమాజం లో సర్వ వశీకారిణి ధనం
ధనమేరా అన్నిటికి మూలం అన్నారు పెద్దలు
ధనము విలువ తెలిసిమసలుటమానవ ధర్మం.
వార్షిప్ ఆఫ్ మనీ లో తొమ్మిది దశాబ్దాముల
నవయువకుడు ఆచరించి ప్రపంచకుబేరుడు
వారెన్ భఫట్ కూడా ఈమంత్రాన్ని నమ్మాడేమో.

అందుకే చెప్పాడు మని మంత్రాలో ఎన్నో అంశాలు
ధన సంపాదనలో ఆచరించాల్సిన ముఖ్య నియమాలు
అహాన్ని విడచి పెట్టు,లేకుంటేదూరమౌతారు మిత్రులు
అసూయను నీలో తుడిచి పెట్టు మనకు మనమే బానిసలు
రావాలి అనునిత్యం నీ మదిలో కొత్త ఆలోచనలు

కొత్త ఆలోచనలతో సరి కొత్త ఆవిష్కరణలు వెలగాలి
మంచి మనసుతో ఇతరులను ఆకర్షణ కలిగి ఉండాలి.
మానవ జీవితానికి సంజీవి గా వెలుగుతున్నదిడబ్బు
డబ్బుంటేకోరుకున్నది దిగి వొస్తున్నది ఈ జగతిన
తినాలి తక్కువ ఆలోచనలు చేయాలిఎక్కువ

నేటి సమాజాన్ని శాసించేది మహా బల శాలి డబ్బు
అది ఎందరికో ఔతున్నది అమావాస్యమబ్బు.
డబ్బు కారాదు మానసిక జబ్బు
ఔతున్నది నేటి సమాజం గబ్బు.
ప్రతి పనికి ఓటుకు పదవికీ డబ్బు తో లంచం

పదవి పొందిన తరువాత బొక్కసాన్ని నింపుటకు
ఇలా ప్రతి చోటా తిష్టవేసి నలుగురికి అధిపతి డబ్బు.
డబ్బులు లేనివాడు ఎందుకు పనికి రాడునేడు
లోకం డబ్బున్నవానికే సలాం చేసి గులాం ఔతున్నది చూడు
లోకానసర్వ వశీకరణ అయిన డబ్బు ఎవరికి చేదు.

డాక్టర్ కవి కోకిల కొఠారి వెంకటరత్నం.
వి. కోట. చిత్తూరు.
9000169823.



95814 19999
చట్టం సాహితీ లోకం

## సర్వమంగళవు శాంతినీయవే



విశ్వకుటుంబిని విజయరూపిణివి
శశ్వచ్ఛాంతిద సర్వమంగళవు శరణీయవమ్మా

దారమందుమణులోలె స్థావరజం గమజగాన్ని
ధరించెను గౌరమ్మ గళమందున భద్రముగ
కారుణ్యాధ్యాత్మిక జ్ఞానకవాటాన గాంచ
నరవిందాయత నేత్రి నద్రిజను ప్రార్థింతును

కళ్యాణ స్వరూపిణీ భక్త కల్పవల్లిక మాం
గళ్యాంబిక స్వేచ్ఛగ క్రీడిస్తూ విహరించుచు
కళ్యాణము జేకూర్తువు కటాక్షింతు వర్ధించిన
కళ్యాణీ గౌరమ్మరొ నీ కంజలు లర్పింతును

ఆశాపాశాల క్లేశముల నాశ మొనర్తువు
నీశరణం జొచ్చినచో నిలజయాలు భయమేల
ఈశార్ధాంగివి మాతాపరమేశి గృప జూతువు
ఆశీస్సులు గురిపించవె యంబురుహాక్షీ గౌరీ

జయశుభకారిణి జయజగదంబయె య
భయమీయగ విజయమిడ భయమేల తా
దయ కురిపించగ శుద్ధ హృదయమున నుషో
దయమ్మున శాంకరి శంకరు లనుగ్రహింతురు

రచన:: శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

95814 19999
చట్టం సాహితీ లోకం

## రాధ రమణ



ఆ రాధ కనులు
ఏ నల్లనయ్యకై
కలలు కంటున్నాయో
ఆ రాధ మనస్సు
ఏ మధావుండుకై
మధన పడుతుందో
ఆ రాధ ఎడబాటు
ఏ యదు కుమారుడి
రాక కోసమో
కానీ..
ఈ కృష్ణుడికనుల నిండా
తన కలలే
మనస్సులో మొత్తం
తన ధ్యాసనే
ఎడబాటైనా యామోహమైన
ఆ రాధా రమణి కోసమే

శీర్షిక: రాధ రమణ
రచన: చరణ్ ప్రసాద్
చరవాణి:8886726799

95814 19999
చట్టం సాహితీ లోకం

## నువ్వెంత?



అసలు నువ్వెంత?
నీ బ్రతుకెంత?
ఇసుక రేణువంతలేని నీకు
ఇన్ని ఆర్భాటాలు అవసరమా?
ఈ భూమి మీద నీ అవసరం
అనేది ఎంత వరకు ఉందో
అది కాలమే నిర్ణయిస్తుంది
ఆ తర్వాత నీదారి నీకు చూపించి
నిన్ను పది మందితో సాగనంపి
స్మశానంలో ఒంటరిగా వదిలేస్తుంది
ఈ మధ్యలో నాది మాత్రమే
నాకు మాత్రమే అనుకొని మురిసిపోయే
ఈ శరీరం మీద నీకు
మోజు పెరిగి కోరికల మీద
ఆశ కలిగి ఈ ప్రాణం శాశ్వతం
అనుకొని భ్రమపడుతున్నావ్.

నడిచే దారిలో నది అడ్డొస్తే
ఆపాల్సింది ప్రయాణం కాదు
నడిచే దాని యొక్క పద్ధతి
చేసే పనిలో అడ్డంకులొస్తే
నిలపాల్సింది పనిని కాదు
అలా ప్రయత్నం చేసే విధానం
ఇప్పటికైనా అత్యాశ మానుకో
ఉన్నదాంట్లో తృప్తి పడడం నేర్చుకో
సమాజం నీకు ఎన్నో ఇచ్చింది
తిరిగి నువ్వూ ఎంతో కొంత
కృతజ్ఞతగా ఇవ్వాలి కదా!
అప్పుడే నీ జీవితానికి అర్థం
నీ బ్రతుక్కి ఒక పరమార్థం.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

95814 19999
చట్టం సాహితీ లోకం

## అన్నీ తెలుసా..!

అన్నీ తెలుసు
నాకు అన్ని తెలుసు
నాకే అన్నీ తెలుసు
నీకేం తెలుసు.

మారే కాలంలో
మార్పుల సమయంలో
వెకిలి చేష్టలు తెలుసు
నీకేం తెలుసు.

ప్రకృతి విచ్చినంలో
సహజ వనరుల విద్వంసంలో
కేవలం రక్షించమని అరవటం తెలుసు
నీకేం తెలుసు.

గౌరవం ఇవ్వకుండా
గౌరవం అడుగుతూ
కోపాన్ని ప్రదర్శించటం తెలుసు
నీకేం తెలుసు.

ధనం మోజులో
స్వార్ధ పిశాచిలా సాగుతూ
జనుల హింసించడం తెలుసు
నీకేం తెలుసు.

కేవలం మానవత్వం అంటూ
మంచితనం అంటూ
విలువలు ఉండాలంటూ
సాగటమేనా నీకు తెలిసింది.



ఓ సమసమాజ కర్షకుడా
ఆత్మీయ వారసుడా
అమృత ప్రేమ జీవుడా
నీవు ఉండాలి నువ్వు గెలవాలి.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.

95814 19999
చట్టం సాహితీ లోకం

## కవితా కౌముది-చిలకమర్తి సాహితి



(కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు)
(ముత్యాలసరాలు)

1.
మదికి ఇంపుగ పాఠశాలన
చిలకమర్తియె తొలుత పద్యం
రచన చేసెను కవిగ సాగెను
సాహితీ కౌముదిగ వెలిగెను

2.
వీరవాసర, నరసపురమున
చదువు సాగెను, రాజమండ్రిన
తెలుగు ఒజ్జగ బోధ చేసెను
గయోపాఖ్యానమ్ము వ్రాసెను

3.
సంస్కృ తాంగ్లపు తెలుగు సేతగ
గ్రంథ రాజము లెన్నొ వ్రాసెను
నాటకాలును, ప్రహసనాలును
నవల, కావ్యాల్, స్వీయ చరితము
వ్రాసి యశమును తాను పొందెను

4.
సంఘసంస్కర్తగాన్ సాగెను
పత్రికలనే కొన్ని నడిపెను
కళా ప్రపూర్ణ బిరుదునందెను
చాటు పద్యాల్ చాల వ్రాసెను

5.
నాడు అష్టావధానివారు
ఏక సంథాగ్రాహి వారే
సమాజానికి సేవ చేసెను
దొరల పాలన కెదురు తిరిగెను
వ్యాసరచనా బాణ మయ్యెను

6.
చిలకమర్తియె కవిగ వెల్గెను
జగతి జాగృతి చేసెనాతను
రచనలందున నైతికమ్మును
కూర్చి మంచికి దారి చూపెను

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
(టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా

95814 19999
చట్టం సాహితీ లోకం



## విశాల దృక్పథం

బంధాలను కలుపుకుంటూ
బాధ్యతలను పెంచుకుంటూ
అనురాగాలను తెలుసుకుంటూ
ఆప్యాయతలను పంచుకుంటూ
జీవించే వ్యక్తి ఈ మానవ శక్తి
కులమత బేధాలను మరిచి
మానవత్వం అన్నది తెలిసి
మనుషులంతా కలసి మెలిసి
జాతుల మతాల మధ్య
అంతరాలు లేక
మాటే మనిషికి ఆభరణంలా
విశాల దృక్పథం కలిగి
విష బీజాలు నాటటం మాని
జీవించడం ఒక కళలా భావించి
అభివృద్ధి అన్నది వినాశనానికి కాకుండా
స్వార్థం విడనాడి జీవించు
నవ్వుల పువ్వులను పూయించు
ఉన్న చిన్న జీవితాన్ని ఆనందంగా అనుభవించు
సంకుచిత భావనలను ఆదిలోనే త్రుంచు
ఎల్లలు ఎరుగక స్నేహాన్ని స్వాగతించు
మల్లెల దారిలో పయనించు
ఆనందపు పరిమళాలు అందరికీ పంచు
నిరంతర అధ్యయనం సాగించు మంచి విజ్ఞానాన్ని పెంపొందించు
సంక్షోభ సమయాల్లో ప్రశాంతంగా మనసును ఉంచు
సత్సంబంధాలతో ఆచరణాత్మకంగా ఆలోచించు
మనిషిగా అందరితో పాటు జీవించు
అప్పుడే వసుధైక కుటుంబం
అన్నది ప్రతి ఒక్కరిలో ధ్వనించు
అప్పుడే వ్యక్తిగత వికాసం పెంచు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



95814 19999
చట్టం సాహితీ లోకం

## కాలం



కాలం చిత్ర విచిత్రమైన వైకుంఠ పాళీ
కొందరిని కాల గర్భంలో కలిపెస్తుంది
కొంత మందిని
ఆకాశమే హద్దుగా
మారిపిస్తుంది
ప్రేమ ఆప్యాయత అనురాగం ఆత్మీయత
అభిమానం అనుబంధం మమకారం అన్ని పెంపొందిస్తుంది
తాను లేనిదే మనం
ఉండలేమోననే భావన పెంపొందిస్తుంది
అప్పుడే ఇద్దరిని విడదిస్తుంది
పరిచయం అయిన కొంత కాలం లోనే
కుటుంబ సభ్యులుగా మారుస్తుంది
అన్న వదిన మామ అత్త చిన్నాన చిన్నమ్మ అనే
వరుసలు కలుపుతుంది
కాలం అందరికి సమానం
గంటకు అరవై నిమిషాలు
ఇరవై నాలుగు గంటలకు ఒక్కరోజు
ముప్పై రోజులలకు నెల పన్నెండు నెలలకు సంవత్సరం
వేసవి కాలం
వర్ష కాలం
చలి కాలం అని
అందరి భావన భ్రమ
కాలం ఎవ్వరికీ అర్థం కాని రసాయన శాల
ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థాయికి చేరుస్తుంది
సామాన్య ప్రజలను నాయకులను చేస్తుంది
నాయకులను ప్రజలకు దూరం చేస్తుంది
హంతకులుగా మారుస్తుంది
నిర్దోషులు గా నిలుపుతుంది
ఉన్నతోన్నత పదవులను
పుణ్యం పాపం శాపం
అని ఏమి అనుకున్న
తన పని తాను చేసుకుంటూ పోతుంది
ఎవరిని ఎప్పుడు కలపాలి
ఎవరిని ఎప్పుడు
విడదీయాలి
ఎవరిని ఎప్పటికీ
మరుపు రాని మరవలేని మన మనుషులుగా
ఉంచడం కాలమహిమ

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
సైదాబాద్, హైదరాబాద్

95814 19999
చట్టం సాహితీ లోకం

## నీ వెంటే ఉంటా సీతా నిరంతరం



(వెన్నెల జల్లులు)

మాయలేడి రూపమున మారీచుడు సీతను ఆకర్షించెను,

మఖద్విషుడు దశకంఠుడు దశరథుని కోడలిని మోసగించెను,

మర్కుని సారథి తమ్ముడు రావణుని అడ్డగించెను,

మన్నుచూలి విరహమును పొందిన రామచంద్రుడు విలపించెను,

మానమందిరుని సంహరించి జానకికి 'తోడుగా' ఉండదలంచెను!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

